జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు : 10



## ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ శ్రేణులు తరలిరావాలి

దళపతి ఆర్.కృష్ణయ్య చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకోసం నేడు(సోమవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు బీసీలు భారీ సంఖ్యలో తరలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ పిలుపునిచ్చారు.బీసీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలో కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే కేటాయించాలన్నారు. చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 25 తారీకున హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర సత్యాగారగ్రాహ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం మంత్రి వాకిటి శ్రీహరి స్థల పరిశీలన



నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఒకప్పుడు వ్యాపారాలతో వెలుగొందిన పాత బజార్ గ్రామపంచాయతీ నుండి మఖ్తల్ మున్సిపాలిటీగా విస్తరించడంతో అభివృద్ధికి నోచుకోకపోవడంతో తాను పుట్టి పెరిగిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో నూతన ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు.

## అభివృద్ధి పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆదివారం. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మోల్కమామిడి, గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి అంగన్వాడీ, మాధవన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ , భవనానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని మంత్రి వివరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంమని ఈరోజు మండలం లోని మొల్కమామిడి గ్రామంలో అంగన్వాడీ భవనానికి రూ.12 లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుల మంజూరు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించామని, గత దశాబ్దంగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను సీఎం రేవంత్ రెడ్డి అందజేస్తున్నారని, రేషన్ కార్డులపై సన్నబియ్యం అందజేయడం ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందుతున్నదని పేర్కొన్నారు.



# వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ పదవీకాలం ముగియడంతో ఆదివారం తిరిగి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు హనీఫ్,ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులుగా చిన్న వీరయ్య,నాగర్ కర్నూల్ జిల్లా డి. వై. ఎస్. ఓ నుండి అమర్ పరిశీలకులుగా హాజరయ్యారు. రిటర్నింగ్ అధికారి పోచప్ప ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు.జిల్లా అధ్యక్ష,ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి,సహాయ కార్యదర్శి, కోశాధికారిగా,నామినేషన్లు రావడంతో వీరికి పోటీగా ఎవరు నామినేషన్ వేయకపోవడంతో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి పోచప్ప ప్రకటించారు.జిల్లా నూతన అధ్యక్షులుగా వంకేశ్వరం నిరంజన్, ఉపాధ్యక్షుడిగా ఊరుకొండ శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పశుల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా వీరప్ప,కోశాధికారిగా పోతుల సత్యనారాయణ,వ్యాయామ ఉపాధ్యాయులను ఎన్నుకున్నారని తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పరిశీలకులు హనీఫ్




తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,నాగర్ కర్నూల్ డివిజన్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదగిరిరావు, నాగర్ కర్నూల్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఇంచార్జ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ సామ రమేష్,ఎమ్. రవికుమార్ పి.ఈ.టి సత్యనారాయణ,స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ బి.రాజన్ గౌడ్,పి.ఈటి కృష్ణ,మాజీ కౌన్సిలర్ ఆలూరి నరేందర్, ఆనంద్, క్రీడాకారులు శ్రీశైలం,గణేష్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

› మంత్రి సీతక్క

నూతన అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట ఆగస్టు 24 ( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆదివారం. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మొల్కమామిడి, గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి అంగన్వాడీ, మాధవన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ , భవనానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని మంత్రి వివరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంమని ఈరోజు మండలం లోని మొల్కమామిడి గ్రామంలో అంగన్వాడీ భవనానికి రూ.12 లక్షలు, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుల మంజూరు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించామని, గత దశాబ్దంగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులను సీఎం రేవంత్ రెడ్డి అందజేస్తున్నారని, రేషన్ కార్డులపై సన్నబియ్యం అందజేయడం



ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందుతున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నూతన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. రేషన్ కార్డు మంజూరైన వారందరికీ వెంటనే ఇతర ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాను. ప్రజాసంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం కాంగ్రెస్ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి

**కల్వకుర్తి ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)**:పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు. 2025- 26 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి, 2026-27 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కల్మిచర్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలతోపాటు, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్



శివాలయం శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బిచాని బాలకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

## బొందలపల్లి హనుమాన్ దేవాలయంలో సెన్సార్ విద్యుత్ దీపాల ఏర్పాటు



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కొన్నేళ్లుగా రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలులేక చీకటి అములుకోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు.గ్రామానికి చెందిన బండారు ఆనంద్ తన సొంత ఖర్చులతో దేవాలయం ఆవరణలో సెన్సార్లతో కూడిన 4 ఫ్లడ్ లైట్ల ను బహూకరించి ఏర్పాటుచేశారు. దీంతో గుడిలో చాలాఏళ్ల తర్వాత లైట్లు ఏర్పాటు చేయటం పట్ల గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేశారు.ఇట్టి మంచి కార్యక్రమం చేపట్టిన దాత బండారు ఆనంద్ ను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, బాలనాగయ్య, లోకేష్, తిరుపతి రెడ్డి,మల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన సిపిఎమ్ నాయకులు



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలో ని కారువంగ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి పంటలను,రైతుల కుటుంబాలను ఆదివారం సిపిఎమ్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి పంట వేసిన పొలాలను అధికారులు పరిశీలించి పత్తి రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు,కార్యవర్గ సభ్యుడు ఆర్. శ్రీనివాస్, మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, మండల నాయకులు కాశన్న, రైతులు కృష్ణయ్య, శంకర్, పరుశు రాం తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడు నరసింహా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..



**దేవరకద్ర ఆగస్టు 24 ప్రజా జ్యోతిం** దేవరకద్ర మండల బిఆర్ పార్టీ అధ్యక్షులు జె ట్టి నరసింహారెడ్డి కుటుంబాన్ని ఆదివారం మాజీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలి అని ఆయన కోరారు. ఆల వెంబడి మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ శ్రేణులు తరలిరావాలి

నాగర్ కర్నూల్:24 ఆగస్ట్ ప్రజా జ్యోతి దళపతి ఆర్.కృష్ణయ్య చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకోసం నేడు(సోమవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు బీసీలు భారీ సంఖ్యలో తరలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ పిలుపునిచ్చారు.బీసీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే కేటాయించాలన్నారు. చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 25 తారీకున హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోయే



బీసీ నాయకులు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమానికి తరలివచ్చి బీసీ వాదాన్ని బలపలపరచాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు పబ్బతి శ్రీనివాసులు, నేష లక్ష్మయ్య, సుధాకర్ గౌడ్,సదుర్ల తిరుపతయ్య, నిరంజన్ యాదవ్, శ్రీపురం శీను, గొడుగు రాజు, శంకర్, కాళ్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయం కోసం మంత్రి వాకిటి శ్రీహరి స్థల పరిశీలన

-ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువస్తా: మంత్రి వాకిటి శ్రీహరి


**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ఒకప్పుడు వ్యాపారాలతో వెలుగొందిన పాత బజార్ గ్రామపంచాయతీ నుండి మక్తల్ మున్సిపాలిటీగా విస్తరించడంతో అభివృద్ధికి నోచుకోకపోవడంతో తాను పుట్టి పెరిగిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో నూతన ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ప్రస్తుతం పాత బజార్ లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో నూతన భవనం నిర్మించేందుకు కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ పక్కనే ఉన్న స్థలం యొక్క ప్రైవేట్ వ్యక్తులను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వారిని ఒప్పించి మంత్రి సొంత డబ్బు వారికి చెల్లించడంతో ఆ ప్రాంత ప్రజలు మంత్రి చర్యలను కొనియాడారు. గత ప్రభుత్వ పాలనలో మక్తల్ కు రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరైనప్పటికీ ఇలాంటి ప్రయోజనం లేకపోయిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు



కోటి 50 లక్షల రూపాయలతో ఇట్టి ప్రభుత్వ నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒప్పించే నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ నాగశివ, పార్టీ నాయకులు రవికుమార్, కట్టా సురేష్, గణేష్ కుమార్, కోళ్ల వెంకటేష్, వాకిటి శ్యామ్, దేవరింటి నరసింహారెడ్డి, నాగరాజ్, మైనార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని యువత మృతి

-మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 24 (ప్రజా జ్యోతి):** రోజు మాదిరిగానే భోజనం చేసిన తర్వాత ఇంటి ముందు ఉన్నటువంటి రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని బొలెరో వాహనం ఢీకొట్టడంతో కృష్ణవేణి అనే యువతి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ గ్రామ శివారులో గల బీరప్ప దేవాలయం(మఠం) దగ్గర నివాసముంటున్న దాసరిపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణి అనే యువతి రాత్రి భోజనం చేసి రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా మక్తల్ నుండి నేరడగం గ్రామం వైపు వేగంగా వెళుతున్న బొలెరో వాహనం యువతిని బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన



గాయంతో తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఇట్టి విషాదకర విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కేజీబీవీల్లో నాణ్యమైన విద్యనందించాలి

-విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి

-డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 24 ప్రజా జ్యోతి** వెల్దండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల స్టోర్ రూమ్,వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని పరిశీలించి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించి, విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వెల్దండ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ హాస్టల్ విద్యార్థులతో డిఇఓ మాట్లాడి విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు. బాలికలు విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. డిఇఓ వెంట టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

## విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

కళాశాలల ప్రిన్సిపాల్ యజమాన్యాలు ర్యాగింగ్ చేసే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) ఆగస్టు 24.** విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేస్తే కఠినమైన క్రిమినల్ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి. జానకి ఆదివారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో ర్యాగింగ్ ఒక తీవ్రమైన నేరమని ఆమె తెలిపారు. ర్యాగింగ్ లో పాల్గొనే విద్యార్థులను తక్షణమే కాలేజీ నుండి బహిష్కరణకు చేసి అదనంగా క్రిమినల్ కేసులు చేస్తామని ఆమె తెలిపారు. వారి విద్య.ఉద్యోగం భవిష్యత్తు అవకాశాలు కోల్పోతారని అన్నారు. ప్రతి ఉన్నత విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్లు ఏర్పాటు చేయాలి. కొత్త విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. అవగాహన కార్యక్రమాలు సెమినార్లు వర్క్‌షాప్‌లు నిరంతరంగా నిర్వహించాలి.విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు ఉంటాయని ఆమె తెలిపారు.విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, అనుచిత ప్రవర్తనలు చేయకూడదని సూచించారు.ర్యాగింగ్ ఘటనలు ఎదురైతే బాధితులు తక్షణమే ప్రిన్సిపాల్ కు లేదా కళాశాల యాజమాన్యం కు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాదు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం. అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ లు కలిసి ర్యాగింగ్ ను పూర్తిగా నిర్మూలించడానికి కృషి చేయాలని తెలిపారు.